ప్రజాశక్తి

మంగళవారం 12 సెప్టెంబర్ 2023 | 5 | విజయనగరం

మెడికల్ కళాశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, జెసి, ఆర్‌డిఒ

బంద్ పాక్షికం

టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యాన సోమవారం చేపట్టిన బంద్ విజయనగరం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. విద్యాసంస్థలు, బ్యాంకులు, మార్కెట్ స్వచ్ఛందంగా మూతబడ్డాయి. ఆర్‌టిసి బస్సులు ఉదయం 11గంటల వరకు డిపోలకే పరిమితం కాగా, తరువాత యథావిధిగా తిరిగాయి. బంద్ నేపథ్యంలో పలుచోట్ల టిడిపి నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మరికొన్ని చోట రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపిన టిడిపి, జనసేన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని అనంతరం విడిచిపెట్టారు.

విజయనగరం : ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద బైఠాయించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

- పలుచోట్ల టిడిపి నాయకుల గృహ నిర్బంధం
- నిర్బంధాన్ని ఛేదించి రోడ్లపైకి వచ్చి నిరసన
- స్వచ్ఛందంగా మూతబడిన విద్యాసంస్థలు, బ్యాంకులు
- టిడిపి, జనసేన నాయకుల అరెస్టు, విడుదల

ప్రజాశక్తి-విజయనగరం కోట, గరివిడి, బొబ్బిలి,గజపతినగరం

టిడిపి, జనసేన నాయకులు ఉదయం 5గంటలకే విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్సు వద్దకు చేరుకొని బంద్ చేపట్టారు. 7గంటల సమయంలో పోలీసులు చేరుకొని బంద్‌ను విరమించాలని కోరారు. తాము శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్నామని, అన్ని రంగాల వారు సహకరిస్తున్నారని అన్నారు. ఈనేపథ్యంలో పోలీసులకు, నాయకులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం టిడిపి, జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో టిడిపి నాయకులు ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు, పార్టీ కార్యాలయ కార్యదర్శి వర్మరాజు, శ్రీనివాసరావు, తెలుగు యువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు, జనసేన నాయకులు

చీపురుపల్లి : నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలుపుతున్న నాయకులు

బొబ్బిలి : కోటలో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు , కార్యకర్తలు

గురాన అయ్యలు, బాలు తదితరులు ఉన్నారు. అంతకుముందు నాయకులు మాట్లాడుతూ 40ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. టిడిపి నాయకులు కర్రోతు వెంకట నర్సింగరావును గాజులరేగలోని తన నివాసం వద్ద తన నివాసం వద్దపోలీసులు గృహ నిర్బంధం చేశారు.

చీపురుపల్లిలో జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. మహాత్మా.. మీరే ఈ నియంత పాలకులకు బుద్ధి చెప్పాలి అంటూ నోటికి, చెవులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని టిడిపి నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. పోలీసులు సోమవారం ఉదయం నుంచే నిర్బంధం విధించినప్పటికీ నిరసనలో పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సులను నిలువరించారు. రహదారిపై బైఠాయించారు. నోటికి, చెవికి, కళ్ళకి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో రౌతు కామునాయుడు, పైల బలరాం, దన్నాన రామచంద్రుడు, సారేపాక సురేష్‌బాబు, తాడ్డి సన్యాసినాయుడు, ముల్లు రమణ, రెడ్డి గోవింద, ధనుంజయ, చంటి, వెంకటరావు, రమణమూర్తి, నారాయణరావు, నాగరాజు, అప్పల నాయుడు, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి కోట నుంచి బంద్ చేసేందుకు కార్యకర్తలతో బేబినాయన ర్యాలీగా వెళ్తుండగా కోట తలుపులు మూసి అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. బేబినాయన, కార్యకర్తలు ప్రతిఘటించి తలుపులు తోసేసి వెళ్లిపోయారు. ర్యాలీగా వెళ్లి తెరిచి ఉన్న షాపులను శాంతియుతంగా మూసివేయించారు. టిడిపి బంద్‌కు జనసేన మద్దతు ప్రకటించడంతో రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి, నాయకులు బంద్‌కు సహకరించారు. అనంతరం కోటలో నిరసన తెలిపారు.

వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన తెలిపిన కార్యకర్త

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణంలోని వాటర్ ట్యాంకుపైకి ఎక్కి టిడిపి సీనియర్ కార్యకర్త నారంశెట్టి మున్నా నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మున్నాను బేబినాయన, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు సుంకరి సాయిరమేష్, ఇతర నేతలు నచ్చజెప్పి కిందకు దించారు.

గజపతినగరం: టిడిపి, జనసేన నియోజకవర్గస్థాయి నాయకులు కరణం శివరామకృష్ణ, మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బంద్ నిర్వహించారు. మరోవైపు నియోజకవర్గ ఇంఛార్జి కెఎ నాయుడు వర్గమైన పివిపి రాజు, బండారు బాలాజీ, అట్టాడ లక్ష్మునాయుడు, రుంకాన అరుణలు బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ మిడతాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం : నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, నిర్ణీత సమయానికి పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 15న జిల్లాకు వస్తున్న నేపథ్యంలో వైద్య కళాశాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం ఆమె పరిశీలించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు, మెయిన్ గేట్ ఆర్చ్, రహదారి పనులను ఆమె జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించి తగిన సూచనలు చేశారు. మరింత వేగంగా పనులు చేయాలని సూచించారు. ఆమె వెంట జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవో సూర్యకళ, ఎపి ఎంఎస్ఐడిసి ఎస్ఇ అంకమ్మ చౌదరి, ప్రత్యేక ఉప కలెక్టర్ల సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు ఇతర అధికారులు ఉన్నారు.

సమన్వయంతో విజయవంతం చేయాలి

ముఖ్యమంత్రి పర్యటనను అధికారులంతా సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఇక్కడి వైద్య కళాశాల ప్రాంగణం నుంచే రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నిర్మించిన మరో నాలుగు వైద్య కళాశాలల్ని ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై ఎస్‌పి ఎం.దీపిక, జాయింట్ కలెక్టర్‌లతో కలసి అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడించారు. వాలిపాడ్ వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిఆర్‌ఒ, డిసిహెచ్‌ఎస్‌లను ఆదేశించారు. సమావేశంలో ఎస్‌పి ఎం.దీపిక, జెసి మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..

- ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 1 గంట మధ్య మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.
- తొలుత జెఎన్‌టియు. సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్‌లో చేరుకొని అక్కడి నుంచి నేరుగా వైద్య కళాశాలకు చేరుకుంటారు.
- వైద్య కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం వైద్య కళాశాలకు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరిస్తారు. అనంతరం వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకిస్తారు.
- స్కిల్ ల్యాబ్‌ను, బయో కెమిస్ట్రీ, అనాటమీ లేబ్‌లను సందర్శిస్తారు.
- అనంతరం లెక్చర్ హాలు నుంచి రాష్ట్రంలోని ఐదు వైద్య కళాశాలలను ఆన్‌లైన్‌లో ప్రారంభిస్తారు. అక్కడి నుంచి రాష్ట్రంలోని ఐదు వైద్య కళాశాలల విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొంటారు.
- అనంతరం హెలిప్యాడ్‌కు చేరుకొని విజయవాడ వెళ్లనున్నారు.

నాయకత్వ అభివృద్ధిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక జెఎన్‌టియు గురజాడలో సోమవారం 'వ్యవస్థాగత.. నాయకత్వ అభివృద్ధి' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డి. చక్రపాణి మాట్లాడుతూ స్టార్టప్ ముఖ్య ఉద్దేశం, ప్రాముఖ్యతను వివరిస్తూ వాటి వలన కలిగే లాభనష్టాల గురించి వివరించారు. ఈ స్టార్టప్ ల వలన వచ్చే సమస్యలను సాంకేతికంగా, వ్యాపార పరంగా ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు. పారిశ్రామికవేత్తలుగా తయారవాలనుకునే విద్యార్థులు ఈ ఎల్‌డిపిలో నమోదు చేసుకోవాలని అన్నారు. 100 మందిని కలిపి ఒక బ్యాచ్ గా విడదీసి, ఈ బ్యాచ్ లను మళ్లీ గ్రూపులుగా విడదీసి, ప్రతి గ్రూపులో 4-5 విద్యార్థులు సభ్యులుగా ఉండేలా తయారుచేసి ప్రతి గ్రూపునకు ఐఐటి పాట్నా, ఐఐఎం కోల్‌కత్తా నుండి నిష్ణాతులైన నిపుణులు గ్రూపులకు మెంటర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. వెంకటసుబ్బయ్య , రిజిస్ట్రార్ జి.జయసుమ , కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబాబు జైలుకెళ్లడం ప్రజా విజయం

వైసిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడి రిమాండ్‌కు వెళ్లడం ప్రజా విజయమని, ఈ అవినీతిలో ఎవరి పాత్ర ఉన్నా వదిలేది లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు.చంద్రబాబు ఇప్పటివరకు స్టేలతో కాలం గడిపాడని, ఆయన చేసిన అవినీతి ఒక్కొక్కటి బయటకు వస్తాయని అన్నారు. వ్యవస్థలు అన్ని స్వతంత్రంగా వ్యవహరిస్తాయని తెలిపారు. కోర్టులో స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం జరగలేదని ఎక్కడా చెప్ప లేదన్నారు. స్కాంతో తమకు సంబంధం లేదని మాత్రమే చెప్తున్నారని అన్నారు. టిడిపి చేపట్టిన బంద్ జిల్లాలో విఫలమైందన్నారు. చంద్రబాబు మరిన్ని అవినీతి బాగోతాలు బయటకు వస్తాయన్నారు. కేసుకు సంబంధం ఉన్న ఇతర వ్యక్తులపై కూడా సిఐడి చర్యలు ఉంటాయన్నారు. పవన్ కళ్యాణ్ మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు నెక్కల నాయుడు బాబు, గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రానికే తలవంపు : కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రూ.కోట్ల స్కాంతో అరెస్టయి మన రాష్ట్రానికి తలవంపులు తెచ్చారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి విమర్శించారు. చంద్రబాబు అరెస్టుతో ఎన్‌టిఆర్ ఆత్మకు శాంతి కలిగిందని అన్నారు. చంద్రబాబు వ్యవహారంతో న్యాయవ్యవస్థ పట్ల, చట్టాలపై రాష్ట్ర ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని తెలిపారు. సోమవారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోలగట్ల మాట్లాడారు. యువతకు నైపుణ్య కల్పన పేరిట రూ.371 కోట్ల మేర పక్కదారి పట్టించిన చంద్రబాబు.. రూ.241 కోట్ల ప్రజా ధనాన్ని సొంత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారని తెలిపారు. తప్పు చేసిన ఎంతటి వారైనా చట్టం ముందు సమానులే అన్నారు. చంద్రబాబుపై గతంలోనే అనేక కేసులు ఉన్నప్పటికీ.. ఇప్పటివరకు స్టేలు తెచ్చుకుని తప్పించుకున్నారని చెప్పారు. వాటన్నిటినీ ఎత్తివేసి న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత పెద్ద నగరంగా ఉన్న విశాఖను కాదని... తన స్వార్థ, సామాజిక వర్గ ప్రయోజనాల కోసం అమరావతిని రాజధానిగా చేసి ప్రజలను చంద్రబాబు మోసం చేశాడన్నారు. టిడిపి చేపట్టిన రాష్ట్ర బంద్ విఫలమైందని, సొంత పార్టీ కార్యకర్తలే పట్టించుకోలేదని కోలగట్ల విమర్శించారు. పార్టీ అధినేత అరెస్టయ్యారు.. రోడ్ల మీదకు రండని చివరకు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న ప్రాధేయపడే పరిస్థితి రావడం ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతోందన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు, జోనల్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కారం

ప్రజాశక్తి-విజయనగరం

జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. అర్జీదారుల కోరిన విధంగా అర్జీ పరిష్కారం అవుతున్నదీ లేనిదీ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలో వచ్చిన వినతుల పరిష్కారంపై నివేదికలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మంగళవారం ఒక్కో శాఖకు సంబంధించిన కేసులను సమీక్షించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ శాఖల కేసులకు సంబంధించి జిల్లాస్థాయి నోడల్ అధికారిగా మైనారిటీ సంక్షేమ అధికారి లావణ్యను నియమించామని చెప్పారు. ముందుగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కేసులపై సమీక్ష వుంటుందన్నారు. వినతులు స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఒ ఎస్.డి.అనిత, ఆర్‌డిఒ ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్ పద్మలత, సూర్యనారాయణ, సుదర్శన దొర ఉన్నారు. వినతుల స్వీకరణ కార్యక్రమానికి 152 వినతులు అందాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 108, గ్రామ వార్డు సచివాలయం శాఖకు 13, మునిసిపల్ శాఖకు 07, గృహనిర్మాణ శాఖకు 8, పంచాయతీరాజ్ శాఖకు 10 వినతులు అందాయి.

మిషన్ ఇంద్రధనుష్‌లో ప్రతి బిడ్డకూ టీకాలు వేయాలి

మిషన్ ఇంద్రధనుష్‌లో టీకాలు వేయకుండా మిగిలిన పిల్లలకు టీకాలు వేసేందుకు ప్రత్యేక వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సెప్టెంబరు 11 నుంచి 16వరకు జిల్లాలో చేపట్టామని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. మిషన్ ఇంద్రధనుష్ 5.0 కార్యక్రమంపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. డిఎంహెచ్‌ఒ ఎస్.భాస్కరరావు, ఇమ్యూనైజేషన్ అధికారి కుమారి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ గౌరీశంకర్ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ నియామక పత్రం

విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో భాగంగా బొబ్బిలికి చెందిన బొత్స వీరమాత అనే విభిన్న ప్రతిభావంతురాలికి బి.సి.సంక్షేమశాఖలో ఆఫీసు సబార్డినేట్ పోస్టులో నియమిస్తూ కలెక్టర్ నాగలక్ష్మి నియామక పత్రం అందజేశారు.

డైట్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గిరిజన సంక్షేమ పరిధిలో ఉన్న వసతి గృహాల్లో డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పల్ల సురేష్ అధికారులను కోరారు. సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు వినతి అందజేశారు. పార్వతీపురం, సీతంపేట, పాడేరు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సరైన వైద్య సేవలు లేక మృతి చెందుతున్నారని, ఆరోగ్య సిబ్బంది ఉంటే మరణాలు సంభవించి ఉండేవి కాదని తెలిపారు. వెంటనే వసతి గృహాలో ఆదివాసీ ఆరోగ్య సిబ్బందిని నియమించాలని కోరారు. గిరిజన వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విజయనగరం కేంద్రంలో ఉన్న బాలికల కళాశాల వసతి గృహం శిథిలం కావడంతో మరమ్మతులు చేపట్టేవరకు అద్దె భవనం ఏర్పాటు చేయాలని కోరారు. సిహెచ్ సీతారాం, శివ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ ఇలాగేనా?

పలుచోట్ల కోలగట్ల తనిఖీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో కుళాయిల నుంచి బురద నీరు వస్తుందన్న ఫిర్యాదుల నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సోమవారం ఆకస్మికంగా పలు ప్రాంతాలను సందర్శించారు. ప్రధానంగా రైల్వే స్టేషన్ మార్గంలో పైప్ లైన్లు పాడవ్వడాన్ని గుర్తించి, వెంటనే అధికారులను పిలిపించి తగు సూచనలు చేశారు. అధికారులు వచ్చేంతవరకు సుమారు అరగంట పాటు జెడ్‌పి కార్యాలయం సమీపంలో రహదారి పక్కనే కూర్చున్నారు. పైప్ లైన్లకు లీకేజీలు ఉండటం వల్ల నీరు కలుషితమవు తోందని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. నగర సుందరీకరణ కోసం రైల్వే స్టేషన్ మార్గంలో డివైడర్ల వద్ద నిర్వహణ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పైడితల్లి అమ్మవారి వనం గుడి ఎదురుగా దుకాణ సముదాయాల వద్ద కాలువ పైప్ లైన్లు పగిలి మురుగునీరు రహదారిపైకి వస్తుండడంతో సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్ వద్ద పెద్ద చెరువును పరిశీలించి తగు సూచనలు చేశారు. పెద్ద చెరువును ఆనుకొని ఆక్రమణలు వెలుస్తుండడంతో, వెంటనే తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట నగర పాలక సంస్థ అధికారులు ఉన్నారు.

పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న కోలగట్ల

20లోగా హేండ్‌బాల్, వాలీబాల్, రెజ్లింగ్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 20వ తేదీ లోగా అండర్ 17 విభాగంలో హేండ్‌బాల్, వాలీబాల్, అండర్ 14,17 విభాగాల్లో రెజ్లింగ్ జట్లు ఎంపిక పోటీలు నిర్వహించాలని స్కూలు గేమ్స్ కార్యదర్శి ఎల్‌వి రమణ తెలిపారు. ఈ ఏడాది అన్ని ఎంపికలు ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రాతిపదికన నిర్వహిస్తామని తెలిపారు. ఈవెంట్స్ వారీగా ఎంపిక తేదీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ఆటో డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - విజయనగరం టౌన్

ఆటో డ్రైవర్లపై అక్రమ కేసులు ఆపాలని, ఈ చలాన, పెనాలిటీ పేరుతో వేధింపులు ఆపాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, నాయకులు ఎ.జగన్మోహన్ మాట్లాడుతూ పోలీసులు ఆటో స్టాండ్లకు వెళ్లి 336 సెక్షన్ కింద డ్రైవర్ల పై బలవంతంగా అక్రమ కేసులు పెడుతున్నారని, అంగీకరించకపోతే బెదిరిస్తున్నారని, ఈ చర్యలను శ్రీ కనక దుర్గా ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఆటో డ్రైవర్ల పై పెట్టిన అక్రమ కేసులు బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా, సరుకు రవాణా రంగంలో ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టులో ఆటోలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, డిగ్రీ పట్టా ఉన్నా ఉపాధి లేక స్వయం ఉపాధిగా ఆటోలను నడుపుకుంటున్నారని తెఇపారు. దీన్ని ఆదాయ వనరుగా భావించి మోయలేని ఫీజులు, పెనాల్టీలు వేస్తున్నారన్నారు. కరోనా అనంతరం రవాణా రంగం తీవ్రమైన సంక్షోభంలో పడిందన్నారు. బేరాలు లేక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు అప్పులు చెల్లించలేక ఆటోలు వదులుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. డ్రైవర్లను ఆదుకోవాల్సిన పాలకులు జలగల్లా పీల్చుకు తింటున్నారని అన్నారు. డ్రైవర్లతో పోలీసు వారు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఫీజులు, పెనాల్టీలు జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, మోటారు వాహన చట్టం 2020ని రాష్ట్రంలో అమలు చేయొద్దని, పెట్రోల్, డీజిల్ ధర తగ్గించాలని కోరారు. ధర్నా లో వి.లక్ష్మణరావు, వి.ఆనంద్, బి.రమణ, కె.రాంబాబు, ఎం.హరి, బి.ఈశ్వరరావు, సిహెచ్ నాయుడు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

డ్రోన్ టెక్నాలజీ ఉపయుక్తం

ప్రజాశక్తి-విజయనగరం

రాబోయే ఐదేళ్ల కాలంలో డ్రోన్‌టెక్నాలజీ అన్ని రంగాల్లోకి విస్తరించి మానవునికి చాలా ఉపయుక్తంగా మారబోతుందని, అనేక కొత్త ఉద్యోగాలు సృష్టించ బోతుందని సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు అన్నారు. ప్రత్యేక ఆహ్వానంపై ఆయన విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్‌ని సందర్శించారు. విజయనగరంలో ఈ డ్రోన్ టెక్నాలజీని విద్యార్థులకు అందుబాటులో ఉండడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆయన సంస్థ సిఇఒ వెంకట్ సతీష్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావుతో చర్చించారు. వెంకట సతీష్ తమ సంస్థలో జరుగుతున్న పరిశోధనా వివరాలను, సంస్థ విస్తరణ కార్యక్రమాలను డాక్టర్ మజ్జి శశి భూషణ రావుకు వివరించారు. తమ సంస్థను సందర్శించినందుకు కృతజ్ఞతగా సిఇఒ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శశి శశి భూషణ రావును సన్మానించారు.

తెలుగు తమ్ముళ్లు ఢీలా..!

- మనో స్థైర్యాన్ని ఇవ్వలేక పోతున్ననాయకులు
- బంగ్లా వీడని అశోక్ గజపతిరాజు
- సాదాసీదాగా నిరసన కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

టిడిపి అధినేత, జాతీయ అధ్యక్షులు చంద్రబాబును రిమాండ్‌కు తరించడంతో జిల్లాలోని టిడిపి శ్రేణులు ఢీలా పడ్డాయి. బెయిలు ద్వారానైనా తమ నాయకుడు బయటపడతారని ఊహించిన కేడర్‌కు నిరాశ ఎదురైంది. దీంతో, తీవ్ర ఆందోళనకు గురైన టిడిపి కార్యకర్తలు చాలా ప్రాంతాల్లో రోడ్లపైకి వచ్చినప్పటికీ పార్టీ అభిమానులు, ప్రజలను భాగస్వామ్యం చేయలేక పోయారు. ఆందోళనలకు, నిరసన కార్యక్రమాలకు జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు సాహసించకపోవడమే ఇందుకు కారణం.

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు అరెస్టు, రిమాండ్, అంతకు ముందు ఓ రోజు జరిగిన నాటకీయ పరిణామాలతో మూడు రోజులపాటు జిల్లాలోనూ తీవ్ర ఉత్కంఠ భరితమైన వాతావరణం నడుస్తున్నప్పటికీ కార్యకర్తలందరినీ ఏకం చేయడంలో నాయకులు చొరవ తీసుకోలేదు. చివరికి మూడోరోజు టిడిపి బంద్‌కు పిలుపు నిచ్చినప్పటికీ తమ బలాన్ని నిరూపించుకునేందుకు, సంఘీభావం కూడగట్టుకోవడానికి తగినంత ప్రయత్నం జరగలేదు. దీంతో, సోమవారం నాటి బంద్ ప్రభావం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అంతంతమాత్రంగానే కనిపించింది. అలాగని నిరసన కార్యక్రమాలు జరగలేదా? అంటే జరిగాయి. కానీ, ప్రస్తుతం వైసిపితో ఢీఅంటేఢీ అన్నట్టుగా గంభీరం ప్రదర్శించిన టిడిపి నాయకులు ఆ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించ లేకపోయారు. ఇందుకు చీపురుపల్లి పట్టణం మినహాయింపుగా చెప్పుకోవచ్చు. ఈ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, విజయ నగరం పార్లమెంట్ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో గడిచిన మూడు రోజులపాటు కూడా నిరసన కార్యక్రమాలు బాగానే జరిగాయి. పార్టీ కేడర్ బాగానే కదిలింది. బంద్ వాతా వరణాన్ని సృష్టించారు. కానీ, అదే నియోజకవర్గం పరిధిలోని మెరకముడిదాం, గుర్ల మండలాల్లో ఆ ప్రభావం లేదు. బొబ్బిలిలో కూడా కార్యక్రమాలు జరిగాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాలకు ఆదర్శంగా నిలవాల్సిన విజయనగరంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి తన బంగ్లాను వీడలేదు. ఇంట్లో నుంచి మీడియా ద్వారా సందేశాలు పంపడం తప్ప బయటకు రాకపోవడంతో పార్టీ కేడర్ ఒకింత నిరుత్సాహానికి గురైంది. ముఖ్య నాయకుల్లో అరెస్టుల భయం వెంటాడడంతో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు మాత్రం సాహశించి పూజలు, నిరసనలు చేపట్టారు. మొత్తం కేడర్‌ను కదిలించి, వారిలో మనోధైర్యాన్ని కల్పించడంలో అశోక్ విఫలమయ్యారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అంత పెద్ద నాయకత్వ స్థానంలో ఉండి కనీసం నిరసన కార్యక్రమం నిర్వహించక పోవడం వెనుక అరెస్టుల భయం ఉండే ఉంటుందని జనంలో చర్చ నడుస్తోంది. అటు సాలూరులో పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్ వేర్వేరుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో బంద్ ప్రభావాన్ని పెద్దగా చూపించలేకపోయారు. నెల్లిమర్ల నియోజకవర్గ కేంద్రంలో జనసేన, టిడిపి కార్యకర్తలు కొంత హడావుడి చేశారు. మిగిలిన నియోజకవర్గాల్లో కూడా నిరసన తప్ప బంద్ ప్రభావం అంతంత మాత్రంగానే కనిపించింది. ముఖ్యంగా ఆర్టీసి బస్సులు 11 తరువాత యథాతథంగా నడిచాయి. జిల్లా కేంద్రం సహా చాలా చోట్ల దుకాణాలు యథాతథంగా తెరుచుకున్నాయి. కొన్ని ప్రైవేటు స్కూళ్లు మాత్రం ముందస్తుగానే సెలవు ప్రకటించాయి. ఈనేపథ్యంలో టిడిపిలో ఓటు బ్యాంకు, కేడర్ ఉన్నప్పటికీ కష్టకాలంలో వారికి నమ్మకం కలిగించడంలో జిల్లాకు చెందిన ముఖ్యనేతలు, రాష్ట్ర పార్టీ నాయకులు విఫలమయ్యారని, ఇదే పరిస్థితి కొనసాగితే కేడర్‌ను కోల్పోయే పరిస్థితి కూడా టిడిపికి ఏర్పడుతుందని పలువురు విశ్లేషిస్తున్నారు.

టిడిపి బంద్ ప్రశాంతం

నెల్లిమర్ల: నిరసన తెలుపుతున్న టిడిపి, జనసేన నియోజకవర్గ ఇంఛార్జిలు బంగార్రాజు, లోకం మాధవి

ఎస్‌కోట : నిరసన తెలుపుతున్న నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో సోమవారం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ బంద్, నిరసన కార్యక్రమాల్లో జనసేన నాయకులు పాల్గొని సంఘీబావం తెలిపారు.

ప్రజాశక్తి- నెల్లిమర్ల

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని టిడిపి, జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జిలు కర్రోతు బంగార్రాజు, లోకం నాగ మాధవి ధ్వజమెత్తారు. సోమ వారం నియోజకవర్గ కేంద్రంలో బంద్ నిర్వహించారు. ముందుగా స్థానిక నెల్లిమర్ల జూట్ మిల్లును మూసివేయించారు. విద్యాసంస్థలను, ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయించారు. మద్యం గోదామును మూసివేయించారు. కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, అవనాపు సత్యనారాయణ, గురాన అసిరి నాయుడు, చందక చిన్నం నాయుడు, కింతాడ కళావతి, బైరెడ్డి లీలావతి, మహంతి శ్రీహరి పాల్గొన్నారు. **డెంకాడ :** మండల కేంద్రంలో మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం తెలుగు దేశం నాయకులు రోడ్డుపై బైటాయించి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలు, షాప్‌లు మూయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంది చంద్రశేఖర్‌తో పాటు పలువురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు, నాయకులు కలిదిండి పాణీరాజు, కొయనేని రమణ, కొర్నాన ఆదిబాబు, కలిదిండి రంగరాజు, చలుమూరి మహేశ్, జనసేన డెంకాడ మండలం అధ్యక్షులు పతివాడ కృష్ణవేణి పాల్గొన్నారు. **వేపాడ** టిడిపి మండల అధ్యక్షుడు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షులు గుమ్మడి భారతి, మండల ఐటిడిపి అధ్యక్షుడు సేనాపతి గణేష్, నాయకులు జనపరెడ్డి ఈశ్వరరావు, సిరికి రమణ, గొర్ల నాగరాజు, వై సూర్యం, జగన్, రమణ ఎస్ అప్పారావు, అర్జున పాల్గొన్నారు. **రామభద్రపురం** మండల కేంద్రంలో టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. రహదారిపై బైటాయించి ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, మద్యం దుకాణాలు మూసి వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవ్వా ఈశ్వర రావు, టిడిపి మండల అధ్యక్షులు విజయ భాస్కరరావు, చింతల చిన్నమ్మ తల్లి, రామారావు, రామి నాయుడు పాల్గొన్నారు. **బొండపల్లి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామీణ, స్టేట్ బ్యాంక్ మూతబడ్డాయి. కిరాణా, పాన్ షాప్ లను పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా మూసి వేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాలను టిడిపి శ్రేణులు మూసి వేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి బండారు బాలాజీ, నాయకులు పైల శ్రీనువాసరావు, జంపన సూరిబాబు, పాల్గొన్నారు. **గుర్ల** మండల కేంద్రంలో సోమవారం టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలగడంతో ఎస్ఐ హరి బాబు నాయుడు ఘటనా స్థలానికి చేరుకొని ధర్నాలో పాల్గొన్నావారిని చెదరగొట్టి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటేశ్వర రావు, సోషల్ మీడియా నియోజకవర్గం కన్వీనర్ నారాయణరావు పాల్గొన్నారు. **బాడంగి** మండలంలోని ఎరుకల పాకలు గ్రామంలో ఎంపిటిసి, టిడిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో మహిళలందరూ కామన్న వలస దగ్గర ఉన్న శివాలయానికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేశారు. కాగా పార్టీ కార్యకర్త గుండు గీయించుకుని నిరసన తెలిపారు. **కొత్తవలస** మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి నాయకులు సోమవారం రాస్తారోకో, మానవహారం చేపట్టారు. పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, స్థానిక వ్యాపారవేత్తలు, దుకాణాలు మూసివేసి స్వచ్ఛందంగా సహకరించి రాష్ట్ర బంద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన యువనేత గొరపల్లి రవి, మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, లంక శ్రీను, టిడిపి నాయకులు బొబ్బిలి అప్పారావు, కోళ్ల వెంకటరమణ (శ్రీను), బంగారు రమేష్, కనకాల శివ, మాకెన సీతారామపాత్రుడు (నవీన్), పొట్నూరు వెంకట రత్నాజి, గొంప దుర్గా ఉమేష్, లాలం అర్జునరావు, పాల్గొన్నారు. **వంగర** మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బలిజిరెడ్డి శ్రీనివాసరావు, మజ్జి గణపతి, మజ్జి శ్రీను, అప్పలనాయుడు, గొర్లె సింహాచలం, నెయ్యిగాపుల శ్రీను, ఆవు తిరుపతి పాల్గొన్నారు. **శృంగవరపుకోట** మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో చేపట్టిన బందును పోలీసులు భగ్నం చేశారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ డిపోలో బస్సులను, సాయిబాబా గుడి నుండి దేవి గుడి వరకు స్థానిక వ్యాపారవేత్తలు, దుకాణాలు మూసివేసి బందులో స్వచ్ఛందంగా పాల్గొన్నప్పటికీ పోలీసులు బలవంతంగా దుకాణాలను తెరిపించారు. **గజపతినగరం:** టిడిపి, జనసేన నియోజకవర్గస్థాయి నాయకులు కరణం శివరామకృష్ణ, మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో సోమవారం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బంద్ నిర్వహించారు. మరోవైపు నియోజకవర్గ ఇంఛార్జి కెఎ నాయుడు వర్గమైన పివిపి రాజు, బండారు బాలాజీ, అట్టాడ లక్ష్మునాయుడు, రుంకాన అరుణలు ఒంటరిగా బందును నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ మిడతాన రవికుమార్ పాల్గొన్నారు. **మెంటాడ** మండల కేంద్రంలో టిడిపి అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో మోకాళ్లపై టిడిపి, జనసేన నాయకులు నిరసనలు తెలిపారు. బంద్‌లో భాగంగా ప్రైవేట్ గవర్నమెంట్ కార్యాలయాలతో పాటు వివిధ దుకాణాలను మూసివేసి రోడ్లపై బైఠాయించి అక్రమ అరెస్టుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయిపిల్లి రవిశంకర్, రెడ్డి ఎర్నాయుడు, జనసేన మండల అధ్యక్షులు మండల సురేష్, టిడిపి మండల కార్యదర్శి సిరిపురపు గురునాయుడు పాల్గొన్నారు. **పూసపాటిరేగ** జాతీయ రహదారిపై సోమవారం టిడిపి, జనసేన నాయకులు నిరసన తెలిపారు. ఒకేసారి జాతీయ రహదారిపై ప్రత్యక్షమై రాస్తారోకొ నిర్వహించారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని హైవే నుండి వారిని పక్కకు తొలగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, జనసేన నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ లోకం మాదవి, టిడిపి, జనసేన మండల అధ్యక్షలు మహంతి శంకరావు, జలపారి అప్పడుదొర, నాయకులు దంగా భూలోకా, పి. తమ్ము నాయుడు, ఆకిరి ప్రసాదరావు, విక్రం జగన్నాదం, సన్యాసినాయుడు, శ్రీనువా సరావు, గోపి, పాల్గొన్నారు. **జామి** మండల కేంద్రంలో సోమవారం తెల్లవారి జాము నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి, బంధు నిర్వహించారు. పాఠశాలలను మూయించారు. జామి బస్‌స్టాండ్‌లోని స్టేట్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకులు మూయించారు. రోడ్లపై రాస్తా రోకో నిర్వహించి, సైకో సిఎం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట త్రివేణి, శ్రీలక్ష్మి, వెంద్రాపు నాయుడు బాబు, రాయవరపు శంకర్రావు, బొట్టా రమణ, అర్జున్, రమణ తదితరులు పాల్గొన్నారు. **తెర్లాం:** మండలం కేంద్రంలోని టిడిపి నాయకులు ఎన్ వెంకటేశ్వరరావు, ఎన్ వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. పట్టణంలో షాపులు, ప్రభుత్వ కార్యాల యాలు, అంగన్వాడీ సెంటర్లను మూసి వేయించారు. **రేగిడి:** రాజాం పట్టణంలో మెయిరోడ్డులో నియోజకవర్గ ఇంచార్జి. కొండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల టిడిపి నాయకులు, నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు వ్యక్తం చేశారు. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. బస్సులు, వాహనాలు, నిలిపివేశారు. టిడిపి కార్యకర్త కె రమణ గుండు గీయించుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారు జనార్ధనతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాడంగిలో గుండు గీయించుకుంటున్న టిడిపి కార్యకర్త

కొత్తవలస: రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ఘనంగా రొంగలి పుట్టిన రోజు వేడుకలు

రొంగలికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

డెంకాడ: డెంకాడ పిఎసిఎస్ ఛైర్మన్ రొంగలి కనక సింహాచలం పుట్టిన రోజు వేడుకలు సోమవారం తన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, గ్రామ వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఫోన్లోనూ పరోక్షంగా, ప్రత్యక్షంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్ము నాయుడు, సర్పంచ్ పతివాడ గౌరీ, వైస్ సర్పంచ్ పాంద్రంకి ఆదినారాయణ, నాయకులు రొంగలి గోపాలకృష్ణ, తాతారావు మాస్టర్, రమణ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

పిఎంఇజిపి యూనిట్లు మంజూరు

డెంకాడ: మండలంలోని పెదతాడివాడ, పినతాడివాడ గ్రామాలకు చెందిన ఇద్దరికి పిఎంఇజిపి యూనిట్లును ఎంపిపి బంటుపల్లి వెంకటవాసుదేవరావు చేతులు మీదుగా సోమవారం అందించారు. వైఎస్ఆర్ క్రాంతి పథం డిఆర్‌డిఎ ద్వారా డెంకాడ ఎపిజివిబి బ్రాంచ్ ఆర్థిక సాయంతో పెదతాడివాడ గ్రామానికి చెందిన పోలిపల్లి లక్ష్మీకి మగ్గం, ఎంబ్రాయిడరి మిషన్, టైలరింగ్ మిషన్‌కు సంబంధించిన రూ.10.60లక్షలు యూనిట్‌ను అందించారు. పినతడివాడకు చెందిన తలాడ అనురాధకు రూ. 8లక్షల కార్ ట్రావెలింగ్ ట్రాన్స్ పోర్ట్ యూనిట్ గ్రౌండింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినతాడివాడ సర్పంచ్ లెంక లక్ష్మణ రావు, యంపిటిసి విసినిగిరి అచ్చెంనాయుడు, పెదతాడివాడ యంపిటిసి- 1 గాదిపల్లి రమేష్ , యంపిటిసి-2 పొంతపల్లి జగన్నాథం, డిఆర్‌డిఎ ఏరియా కో ఆర్డినేటర్ ఎస్.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సమస్య పరిష్కరించండి : జెడ్‌పి ఛైర్మన్

ప్రజాశక్తి కథనానికి స్పందన

డెంకాడ: మండలంలోని మోదవలస సచివాలయంలో సిబ్బంది సమస్యను పరిష్కరించాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డిఎల్‌పిఒను ఆదేశించారు. సోమవారం ఆ సచివాలయంలో ఇద్దరే అనే శీర్షిక ప్రజాశక్తి దినపత్రికలో వెలువడిన కథనానికి ఆయన స్పందించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ సచివాలయానికి బదిలీ పై ఎంత మంది వచ్చారు.? వారి వివరాలు వెంటనే తనకు తెలియపరచాలని ఆదేశించారు. సచివాలయాల్లో బదిలీలు అయిన వారిని తమ సచివాలయాల్లో రిలీవ్ చేయాలని ఆయా మండల అధికారులకు ఆయన ఆదేశించారు.

కొత్త పింఛన్లు పంపిణీ

వేపాడ: మండలంలోని వావిలిపాడులో నూతనంగా మంజూరైన పింఛన్లను సోమవారం సర్పంచ్ బీల రాజేశ్వరి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అర్హత కలిగి పింఛను అందిన వారుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

గుర్ల: దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసే వరకు దళిత యువకులు అందరూ ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తేవాలని అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎయిమ్) జిల్లా కన్వీనర్ కెల్ల భీమా రావు అన్నారు. సోమవారం మండలంలో కోట గండ్రేడు దళితవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి యువతతో చర్చించారు. అంతరం ఆయన మాట్లాడుతూ దళితవాడలు పంచాయితీలుగా ఏర్పడితే ప్రత్యేకమైన నిధులు వస్తాయన్నారు.

ప్రజలకు మంచి పాలనే లక్ష్యం : బొత్స

గజపతినగరం: అవినీతికి అడ్డుకట్ట వేసి ప్రజలకు మంచి పరిపాలన అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై తమకు ఎటువంటి ప్రతీకారమూ లేదని ఆయన అరెస్టు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలు చేసినవని, స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో ఆయన చేసిన అవినీతి వల్లే అరెస్ట్ అయ్యారని, ప్రజలు మాపై చేస్తున్న అపోహలును ఖండిస్తున్నామని అన్నారు.

స్పందన ఫిర్యాదు పై విచారణ

శృంగవరపుకోట: మండలంలోని కిల్తంపాలెం పంచాయతీలో కిల్లివాని చెరువు ఆక్రమణకు గురైందని స్పందనలో గ్రామ రైతులు చేసిన ఫిర్యాదుకు మండల సర్వేయర్ వెంకట్రావు వెంటనే స్పందించి తన సిబ్బందితో వెళ్లి కిల్లివాని చెరువును సోమవారం పరిశీలించారు. వివరాలను మండల తహశీల్దార్‌కు తెలియపరుస్తామన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

నెల్లిమర్ల: నగర పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష పై అవగాహన కల్పించాలని కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. సోమ వారం స్థానిక కార్యాలయంలో వార్డు శానిటేషన్ కార్యదర్శులు, ఎ ఎన్ఎంలు, ఆశాలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. దీనిలో భాగంగా వాలంటీర్లు వారీగా ఇంటింటి సర్వే చేసి, క్యాంపు ఆవశ్యకత, ఆరోగ్యశ్రీ కింద ఆరోగ్య సేవలను ఉచితంగా ఎలా పొందవచ్చో, స్మార్ట్ ఫోన్‌లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం, ఆరోగ్య శ్రీ యాప్ యొక్క లక్షణాలు తెలియజేయాలన్నారు. **భోగాపురం :** స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం ఎంపిపి ఉప్పాడ అనూష ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష సురక్ష పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పలు భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి- తెర్లాం

మండలంలోని పనుకువలస సచివాలయంతో పాటు పలు భవనాలను జిల్లా పరిషత్తు ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడులు సోమవారం ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, వాటర్ ట్యాంకు, రాజాం నుండి రాంభద్రపురం వెళ్లే రోడ్డు నుండి సీతారాంపురం మీదుగా పలుకువలస గ్రామానికి వేసిని తారు రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుకున్న మాట ప్రకారం ప్రజలకు మేలు చేసే విధంగా సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ తీసుకొని వచ్చి ప్రజలకి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. పలుకువలస, జగన్నాథవలస పంచాయతీలకు సుమారు రూ.13.50 రోట్లు కేటాయించామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉమాలక్ష్మి, జెడ్‌పిటిసి లూర్తు, వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ బి శ్రీనివాసరావు, సర్పంచులు సత్యనారాయణ, వెంకట్రావు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిషన్ ఇంద్ర ధనస్సు రెండో దశ ప్రారంభం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని వెనుకబడిన తీరప్రాంతమైన కోనాడలో మిషన్ ఇంద్రదనస్సు రెండో దశను సోమవారం డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ ఎస్ బాస్కరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పిల్లలకు ఏడు ప్రాణాంతక వ్యాదులు నుండి రక్షణ, గర్భిణులకు ధనుర్వాతం రాకుండా రక్షణపొందడాని మిషన్ ఇంద్రదనస్సు బ్రహుత్తర కార్యాక్రమం అన్నారు. అనివార్య కారణాల వల్ల వ్యాది నిరోదక టీకాలు తీసుకోకపోతే ఈ నెల 11 నుండి 16 వ తేదీ వరకూ ప్రతి హెల్తె అండ్ వెల్‌నెస్ సెంటర్‌లలో అందుబాటులో ఉంటాయన్నారు. సిబ్బంది ప్రణాళికా బద్దంగా టీకాలు వేయాలని తెలిపారు. వ్యాది నిరోదక టీకాల అధికారి అచ్యుత్ కుమార్ కార్యక్రమం దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌వర్మ, డాక్టర్ వెంకట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖా కార్యాలయం సిబ్బంది చంద్రశేఖర్, సత్తిరాజు, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సు ఎం. సత్యవతి, ఆరోగ్య అవగాహన అధికారి రత్నకుమారి, పిహెచ్‌సి సిబ్బంది వేదమని, ఉమాపతి, ఆర్‌వి. రమణ, జి. బంగారుబాబు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చోరీ

బొబ్బిలి: స్థానిక శాఖా గ్రంథాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. గ్రంథాలయానికి ఉన్న ఇనుప గ్రిల్స్‌ను తొలగించి దుండగులు చొరబడి పుస్తకాలు, పాత పేపర్లను చోరీ చేశారు. గతంలో కూడా గ్రంథాల యంలో చోరీ జరిగింది. ప్రభుత్వం స్పందించి పర్మినెంట్ భవనం ఏర్పాటు చేయాలని పాఠకులు కోరుతున్నారు.

శాశ్వత భవనం నిర్మించాలి: జనసేన

గ్రంథాలయానికి శాశ్వత భవనం నిర్మించాలని జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి డిమాండ్ చేశారు. ఆయన సోమవారం గ్రంథాలయాన్ని సందర్శించారు. వైసిపి అధికారంలోకి వస్తే గ్రంథాల యానికి శాశ్వత భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అప్పల నాయుడు పట్టించుకోవడం లేదన్నారు. మూడు నెలల క్రితం గ్రంథాలయ సమస్యపై జనసేన పోరాటం చేస్తే నిధులు మంజూరు చేశామని చెప్పిన వైసిపి నేతలు ఎందుకు బాగు చేయడం లేదని ప్రశ్నించారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
E.A.155/2019 in E.P.13/2008 in OS.No.154/2004

BETWEEN:
Sri. K.V. Krishna Rao & Another. ......Petitioner/Decree Holders.
AND:
Sri. V. Srinivasa Rao (Died) & Others. .....Respondents/J.Drs.
To
R.2. Smt. Varri Ramadevi W/o late Srinivasa Rao, aged 57 years, House wife, R/o Bhogapuram Village/Mandal, Vizianagaram district.
R.3. Vajji Sai Siva S/o late Srinivasa Rao, aged 33 years, Hindu, R/o Bhogapuram Village/Mandal, Vizianagaram district.
R.4. Vajji Sai Sankar S/o late Srinivasa Rao, aged 33 years. Hindu, R/o Bhogapuram Village/Mandal, Vizianagaram district.

NOTICE

Please take notice that the Plaintiffs filed the above E.A.155/2019 to set aside the Default Order' passed in E.P.13/2008 in O.S.154/2004 stands posted to **29/9/2023** for your appearance and on which date, the above mentioned R.2 to R.4 should appear before the above honourable Court in person or through an Advocate and if fail to appear on that day at **10-30 A.M.,** the matter will be heard and decided exparte..
As per the orders of the Honourable Court.

P. VENUGOPALA RAO
Advocate.
Vizianagaram

ఎంపిడిఒల బాధ్యతల స్వీకరణ

ఎంపిడిఒకు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- నెల్లిమర్ల

స్థానిక ఎంపిడిఒగా జి. రామారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు విస్తరణ అధికారి హెచ్. బానోజీరావు, పంచాయతి కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. **రేగిడి:** రేగిడి మండలాభివృద్ధి అధికారిగా శ్యామల కుమారి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె లక్ష్మీ నర్సంపేట (ఎల్ ఎన్ పేట) ఈవోపిఆర్‌డిగా పనిచేస్తూ పదోన్నతపై రేగిడి ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరు సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఫైబర్ నెట్ నిర్వాహకులపై స్పందనలో ఫిర్యాదు

పూసపాటిరేగ : నెల నెలా వందలాది రూపాయలు బిల్లులు వసూలు చేస్తూ సక్రమంగా ప్రచారాలు అందించన ఎపి ఫైబర్ నెట్ స్థానిక నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సూర్యనారాయణ సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న స్పందనలో ఫిర్యాదు చేశారు. సామాన్య ప్రజలకు విజ్ఞానం, వినోదం అందించేందుకు ప్రభుత్వం పెట్టిన ఎపిఫైబర్ తరుచూ మరమత్తులు గురవుతుం దన్నారు. నిర్వాహకులు సక్రమంగా సేవలు అందించడం లేదన్నారు. నెల రోజులు నుండి ప్రచా రాలను ఇవ్వకపోవడంతో పాటు అడిగిన దానికి సమా దానం చెప్పడం లేదన్నారు. ఇటువంటి నిర్వాహకు లుపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎపిఫైబర్ నెట్వర్క్ సేవలు నిరంతరాయంగా అందిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జనరల్ నోటీస్
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
దరిశి,ప్రకాశం జిల్లా
ఐపి.నెం.18/2021

కట్టా నారాయణస్వామి ....పిటీషనర్
మరియు
కొప్పల హేమంత్ కుమార్
మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
టు
నోటీస్ టూ రెస్పాండెంట్-1
కొప్పల హేమంత్ కుమార్,
తండ్రి కొప్పల చంద్రశేఖర్, డోర్ నెం. 2-11,
బ్రాహ్మణ వీధి. బైరిపురం గ్రామం మరియు పోస్టు,
మెరకముడియం మండలం, విజయనగరం జిల్లా
535102 ...ఫస్ట్ రెసిడెంట్

పైన తెలిపిన ఐ.పి.నెం.18/2021 న ఫిటీషనర్ మీకు చెల్లించవలసిన బాకీ చెల్లించే స్థోమత లేనందున పిటీషనర్ తనని ఇన్సాల్‌వెంట్‌గా డిక్లయిర్ చేయమని కోరుతూ పైన తెలిపిన శ్రీ కోర్టులో ఐపి ఫిటీషన్ దాఖలు చేసుకొనియున్నాడు. మీరు (కొప్పల హేమంత్ కుమార్) మొదటి రెస్పాండెంట్ అయి యున్నారు. మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేయించినప్పటికి మీరు నోటీసులు తీసుకొననందున శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసును వాయిదా తేది. 20-09-2023 వేయించి యున్నారు. కాబట్టి పై నెంబరు కేసులో మీకు ఎమైనా ఆక్షేపణలు ఉన్నయెడల మీరు స్వయంగా గాని, మీ తరపున గౌరవ న్యాయవాది ద్వారా గాని, పై శ్రీ కోర్టు వారి ఎదుట తే.20-09-2023 ని సం.లు ఉదయం 10: 30 ని.ల లగాయితూ హాజరు అయి మీ సంజాయిషిని తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : దరిశి
తేది: 09-09-2023
శ్రీ దేవండ్ల బాలాజి
శ్రీ వి.వి.ఎస్.ఎస్.ప్రసాద్.
పిటిషనర్ తరపు అడ్వకేట్స్
దరిశి, ప్రకాశం జిల్లా
సెల్ : 7995757857

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P. 2/2020

Between:-
Eparthi Adinarayana. .....PETITIONER
And:-
Gorli Laxmi others. ....RESPONDENTS
NOTICE TO RESPONDENTS No's R6, R8, R9, R10, R14, R20, R24, R29, R30, R31
Hearing date: 25-09-2023

R-6) Y. Venkaatesh, S/o Malleswara Rao, aged about 25 years, Hindu, Business, presently residing at Nalla Vari Veedhi, Near Sivalayam Temple, Vizianagaram Town and District.
R-8) Rama Rao, S/o Satya Rao, aged about 65 years, Hindum Business Presently residing at Beside Kothe Kovela Veedhim Near Hukumpeta, Vizianagaram Town and District.
R-9) Podugu Srinu S/o Satyam, aged about 40 years, Hindu, Business, Presently residing at Routhu Veedhi, beside sulab complex, Vizianagaram Town and District.
R-10) P. Mirhasharif Bhegah, W/o Sharif aged about 50 years, Business, presently residing at Kuppili Veedhi, Vizianagaram Town and District.
R-14) R. Lakshmi, W/o Sri ramulu, aged about 40 years, Hindu, business, presently residing at Puthsala Veedhi, Beside Kumaraswamy Hospital, Vizianagaram District.
R-20) R. Rama Chandra Rao, S/o Suryanarayana, aged about 40 years, Hindu, Hindi Master, Presently residing at Moida, Nellimarla Mandal, Vizianagaram Dist-94930000619.
R-24) K. Krishna, S/o Krishna Rao, aged about 45 years, Hindu, business, presently residing at Hukumpeta, Near Sirimanu site, Vizianagaram Town and District.
R-29) Silla Papa Rao, S/o Narasimhulu, aged about 60 years, Hindu, Business, presently residing at Kothakovela street, Near Mandapam area, Vizianagam Town and District.
R-30) Reddy Ganesh, S/o Satyam, aged about 38 years, Hindu, Business, presently residing at Pedda Veedhi, Thotapalem, Vizianagaram Town and District.
R-31) A Arjun Naidu, S/o Appala naidu, aged about 38 years, Hindu, Business, presently residing at Segidi Veedhi, Nellimarla Village and Mandal, Vizianagaram District.

ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలము మరియు గ్రామము, సిగిడి వీధి, డోర్ నెంబర్ 15-20 కాపురస్తులు ఈపర్తి తాత ఏ నారాయనప్పుడు కుమారుడు ఆదినారాయణ గారు తనకున్న అప్పులు చెల్లించ శక్తి లేని వాడనని తీర్పు చేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No.2/2020 పిటిషన్ దాఖలు చేసియున్నారు. పైన తెలిపిన పిటిషన్‌లో పైన తెలిపిన రెస్పాండెంట్స్ నెంబర్ 6, 8, 9, 10, 14, 20, 24, 29, 30, 31కు శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు తీసుకోనందున మీ అందరి యొక్క హాజరు కొరకు మీకు నోటీసు నిమిత్తము ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తేదీ 25-09-2023న వాయిదా తేది అయి వున్నదని కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 25-09-2022 దిన ఉదయం గం॥ 10-30 ని॥** పైన తెలిపిన కోర్టు లో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

P.RAMESH, ADVOCATE
Sri Lakshmi Nagar, Duppada Village,
Contonment Post, VIZIANAGARAM.
Mobile No. 8919770842.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P. 12/2023

Between:-
Mavuri Satyarao. ... PETITIONER
And:-
Venkata Rao and others. ...RESPONDENTS
NOTICE TO RESPONDENT NO 1 TO 42
Hearing date: 03-10-2023

1. Venkatarao, Aged about 56 years, Hindu, Business, R/o Venkata Ramana medical shop, besides Sivakumar childrens hospital, Ambatisathram Junction, Vizianagaram.
2. Matha Divya, Aged about 46 years, Hindu, Business, W/o Suribabu, Hindu, R/o Stadium Colony, Vizianagaram.
3. Matha Dhanalaxmi, aged About 43 years, Hindu, Business W/o Manmadharao, Stadium Colony, vizianagaram.
4. Shaik Ibhrahim, aged About 39 years, Muslim, R/o.Autostand, Y.S.R Nagar Vizianagaram.
5. Koyya Kondamma, aged about 40 years, Hindu, R/o.Santhu Tiffin shop Center, leftside Y.S.R.Nagar, Vizianagaram.
6. Patru Srikanth, Aged about 35 years, Hindu, Y.S.R.Nagar, Vizianagaram, Gajula shop, Santhu Tiffin shop Center, left sideY.S.R.Nagar, Vizianagaram.
7. Varadha Eswar Rao, aged About 58 years, Hindu, Santhu Tiffin shop Center, left sideY.S.R.Nagar, Vizianagaram.
8. Padala Manju, Aged about 42 years, Hindu, Y.S.R Nagar, Santhu Tiffin shop Center, leftside Y.S.R.Nagar, Vizianagaram.
9. Kadhambha Pydi Raju, Aged about 45 years, Hindu, Businesss, H.No:-73, Y.S.R.Nagar, Vizianagaram.
10. Usha, Aged about 45 years, Hindu, Y.S.R.Nagar colony, Gayatri Medical Right raod, Vizianagaram.
11. Basava Venkata raju, Aged about 56 years, Hindu, kollabajar, Gantasthambham, Ironshop, Vizianagaram.
12. Kilimi Chandra, Aged about 50 years, Hindu, Business, Chandhalavari veedhi, Ambatisatram, Vizianagaram.
13. Challapalli Nagachari, Aged about 60 years, Hindu, Business, bondhula gudem, Vizianagaram.
14. Noori Nishabegum, Aged about 46 years, Hindu, Majjiveedhi, Kata veedhi, vizianagaram.
15. Lingam bhothu Laxmi, Aged about 38 years Hindu, Majjiveedhi, Kataveedhi, Vizianagaram
16. Kaalla Bharathi, Aged about 48 years, Hindu, Majjiveedhi Kataveedhi, Vizianagaram.
17. Veka Sathyanarayana, Aged about 54 years, Hindu, premasamajam, opposite road Beside carshed, Vizianagaram.
18. Koradajaya, Aged about 46 years, Hindu, Bajaj show room opposite, kothapeta, Vizianagaram.
19. Bottavani, Aged about 42 years Hindu, Kothapeta, Bajaj showroom opposite Vizianagaram.
20. Kesava Hema, Aged about 35 years, Hindu, Nandhi guddicolony, poolbhag raod, Vizianagaram
21. Shaik Madheena, Aged about 46 years, Hindu, poolbhag colony, Nandhiguddicolony, izianagaram.
22. Guruvamma, Aged about 58 years, Hindu, poolbhagcolony, Nandhiguddi colony, Vizianagaram.
23. Koyyana Laxmi, Aged about 46 years, Hindu, W/O.Ramappadu, Brahamgari matam, Kothapeta, Vizianagaram
24. Koyyana Jagadheesh, Aged about 38 years, Hindu, Kothapeta, Brahamgari matam, Vizianagaram.
25. Balaramgaru, Aged about 35 years, Hindu, Ice factory junction, Haircutting shop, footpath, Vizianagaram.
26. Jarajapu Venkatalaxmi, Aged about 40 years, Hindu, parkgate, Sivalayamveedhi, Vizianagaram.
27. NeelapuGuramma, Aged about 55 years, Hindu, Y.S.R.Nagar, Vizianagaram
28. Varalaxmi, Aged about 46 years Hindu, Gnanapuram, Sachivalayam, G.V.N Dhayas veedhi, Vizag.
29. Kalavathi, Aged about 47 years, Hindu, poolbhag, Nandhiguddi colony, Vizianagaram.
30. Nallapatilaxmi, Aged about 47 years, Bondhulagoodam, Divya muthnoorus Apartment, Fourth Flour, Vizianagaram.
31. T.Suryakantham, Aged about 50 years, Kothapeta, Gollaveedhi, Vizianagaram.
32. Botta Devi, Aged about 40 years, Brahamgarimatam, kothapeta, Kurakulaveedhi, Ramamandhiram dhari, Vizianagaram.
33. M.Parvathi, Aged about 34 years, Hindu, W/o Pydiraju, Chinnapalli veedhi, pydithalli gudi, Nellimarla Road, Vizianagaram.
34 Rambabu, Aged about 53 years, Thotapalem, Venkataramana Temple backside, Vizianagaram.
35. Kanti Mahathi Bhavani, Aged about 47 years, Hindu, H.No. 133, Konisi veedhi, Near samrat lodge raod, sivalayam Raod, Vizianagaram.
36. Pakki Jyothi Aged about 50 years, Hindu, H.No.133, Konisiveedhi Near samrat raod, sivalayam Raod, vizianagaram
37. Balivada Sowjanya, Aged about 2 years, Hindu, H.No.133, konisi veedhi, Near samrat raod, sivalayam Raod, vizianagaram
38. Jeeru Shenkar, Aged about 40 years, Hindu, Ambatisatram Junction, chandhala vari veedhi, Vizianagaram.
39. Jeeru Kanthamma, Aged about 40 years, Hindu, Ambatisatram Junction, Chandhalavari Veedhi, Vizianagaram.
40. Kanaka Rathnam, Aged about 48 years, Hindu, Kata veedhi, Vishvabrahamgari veedhi, Vizianagaram.
41. Majji Laxmi Aged about 47 years, Hindu, Srisiri Apartment H.No.G-4, Bajaj show room, Vizizanagaram .
42. Thayaramma, Aged about 47 years, Kata Veedhi center, majji veedhi, Vizianagaram.

ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, కొండకరకం రోడ్డు, వైస్సార్ నగర్ హౌస్ నెంబర్ 74 కాపురస్తులు మావూరి సన్యాసి రావు కుమారుడు మావూరి సత్యారావు గారు తనకున్న అప్పులు చెల్లించ శక్తి లేని వాడనని తీర్పు చేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరం లో I.P.No.12/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 03-10-2022 దిన ఉదయం గం॥ 10. 30 ని॥** పైన తెలిపిన కోర్టు లో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసు గా తెలియజేయుచున్నాము.

P.KARUNAKAR & B. DEEPIKA
ADVOCATES, VIZIANAGARAM.
Mobile No. 8125158361.